ఆంధ్రప్రదేశ్ తెలుగు దినపత్రిక
www.epaper.nijamnews.in

# నిజం
చెప్పుతాం

సంచిక : 01 సంపుటి : 74 ఎడిటర్ : క్రాంతి కుమార్ 01 - 12 - 2024 ఆదివారం 4 పేజీలు వెల : 4/-




## ప్రతి నియోజకవర్గానికీ ఒక ఇండస్ట్రియల్ పార్క్ : చంద్రబాబు

**అనంతపురం ( నిజం న్యూస్ ) :** రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండిస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం నేమకల్లులో శనివారం జరిగిన 'పేదల సేవలో' కార్యక్రమానికి ఆయన హాజరై లబ్ధిదారులకు సామాజిక పింఛను అందజేశారు. విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో జిందాల్ విజయనగర ఎయిర్ పోర్టుకు వచ్చిన చంద్రబాబు అక్కడి నుంచి హెలికాప్టర్‌లో నేమకల్లుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. మొదట గ్రామంలోని రెండు నిరుపేద కుటుంబాలకు పింఛను అందజేసిన ముఖ్యమంత్రి గ్రామంలోని నేమకల్లు ఆంజనేయస్వామి పురాతన ఆలయాన్ని సందర్శించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన 'పేదల సేవలో' ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా టిడిపి కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఉపాధి కోసం యువత ఎక్కడో దూరప్రాంతాలకు వెళ్లకుండా వారి నియోజకవర్గ పరిధిలోనే ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండిస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాయదుర్గం నియోజకవర్గానికి చంద్రబాబు వరాల జల్లు కురిపించారు. బైరవానితిప్ప ప్రాజెక్టును హంద్రీనీవా నీటితో నింపుతామని ప్రకటించారు. ఆ నీటితో ఇంటింటికీ కుళాయి పథకాన్ని పూర్తి చేస్తామన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో నిరుద్యోగ యువత ఉపాధి కోసం ఇండిస్ట్రీయల్ పార్క్, నేమకల్లు, ఉంతకల్లు మధ్యలో ఐదు టిఎంసిల సామర్థ్యంతో రిజర్వాయర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ ప్రాంతంలో ఐరన్ ఎక్కువగా లభ్యమవుతున్న నేపథ్యంలో మరిన్ని పరిశ్రమలు వచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నేమకల్లులోని ఆంజనేయస్వామి ఆలయ గోపురాల అభివృద్ధికి రూ. 3 కోట్ల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నేమకల్లు పర్యటన అనంతరం హెలీప్యాడ్ వద్ద జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో సిఎం చంద్రబాబు సమావేశమ య్యారు. జిల్లా అభివృద్ధిపై సమీక్షించారు. రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, సవిత, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తుపాను ప్రభావిత జిల్లాల్లో అధికారులు సెలవులు పెట్టొద్దు : అచ్చెన్నాయుడు



**అమరావతి ( నిజం న్యూస్ ) :** ఫెంగల్ తుపాను ప్రభావిత జిల్లాలైన చిత్తూరు, తిరుపతి, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు, ఈదురుగాలులు, ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్యశాఖల అధికారులు సెలవులు పెట్టకుండా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తీర ప్రాంతాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో తుపాను ప్రభావం తగ్గే వరకు మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## మతపరమైన ఉద్రిక్తతలపై తక్షణ చర్యలు తీసుకోండి

### ప్రధానికి విశ్రాంత ఉన్నతాధికారుల లేఖ



**న్యూఢిల్లీ ,( నిజం న్యూస్ ) :** దేశంలో పెరుగుతున్న మతపరమైన ఉద్రికత్తలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరుతూ ప్రముఖ విశ్రాంత ఐఏఎస్ అధికారులు, దౌత్యవేత్తలు, ప్రజాప్రతినిధుల బృందం ప్రధాని మోదీకి బహిరంగ లేఖ రాసింది. 2014లో కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో హిందూ-ముస్లిం సంబంధాలు క్షీణించాయని ఆందోళన వ్యక్తం చేసింది. మతపరమైన విభేదాలను తీవ్రతరం చేసిన ఘటనల నేపథ్యంలో మైనారిటీ వర్గాలైన ముస్లింలు, కొంతవరకూ క్రైస్తవుల్లో తీవ్ర ఆందోళన, అభద్రతా భావం చోటు చేసుకున్నాయని ఆ లేఖలో పేర్కొన్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, వాటి పాలనా యంత్రాంగం ముస్లింలపై హింస, వివక్షను ప్రోత్సహిస్తూ, వారిపట్ల వక్షపాత వైఖరి ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. గొడ్డు మాంసం తీసుకెళ్తున్నారన్న ఆరోపణలపై వ్యక్తులను కొట్టి చంపడం, విద్వేష ప్రసంగాలు, ముస్లింల ఇళ్లను ధ్వంసం చేయడం వంటి ఘటనలు ఈ ధోరణిని ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ముస్లింల యాజమాన్యంలో ఉన్న వ్యాపారాలపై దాడులు జరుగుతున్నాయని, ఇది దేశ ఆర్థిక, సామాజిక పతనానికి దారితీస్తుందని హెచ్చరించారు. విభజన శక్తులకు వ్యతిరేకంగా దృఢమైన వైఖరి తీసుకోవాలని, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని గౌరవించేలా, చట్టబద్ధ పాలనను నిలబెట్టేలా చూడాలని కోరారు. ఇటువంటి అలజడుల నేపథ్యంలో సమాజం పురోభివృద్ధి చెందడం సాధ్యం కాదని, 'అభివృద్ధి చెందిన భారత్' కల నెరవేరబోదని ఆ లేఖలో పేర్కొన్నారు. లేఖపై సంతకాలు చేసిన 17మందిలో ప్రణాళికా సంఘం మాజీ కార్యదర్శి ఎన్‌సీ సక్సేనా, ఢిల్లీ మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ నజీబ్ జంగ్, మాజీ సీఈసీ ఎస్‌వై ఖురేషీ, ఆర్మీ మాజీ డిప్యూటీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ జమీర్ ఉద్దీన్ షా తదితరులు ఉన్నారు.

## చెన్నై జలదిగ్బంధం



- తమిళనాట పలు జిల్లాల్లోనూ తుఫాను బీభత్సం.. స్తంభించిన జనజీవనం
- చెన్నై విమానాశ్రయం మూసివేత
- విద్యుదాఘాతంతో ముగ్గురి మృతి

**చెన్నై, ( నిజం న్యూస్ ) :** ఫెంగల్ తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలు తమిళనాడు రాజధాని చెన్నైని ముంచేశాయి. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం రాత్రి వరకు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి ప్రధాన ప్రాంతాల్లో సైతం ఎటుచూసినా చెరువులు, నదుల్లా కనిపిస్తున్నాయి. టి.నగర్ తదితర ప్రాంతాలు సైతం జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. నగరంలో ప్రభుత్వ రవాణా స్తంభించింది. కొన్నిచోట్ల రోడ్లపై మోకాలి లోతు నీరు నిలిచిపోవడంతో పాదచారులు సైతం తిరగలేని పరిస్థితి నెలకొంది. మూడు రోజుల నుంచి వణికిస్తున్న ఫెంగల్ తుఫాను తీరానికి సమీపించేకొద్దీ భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించడంతో తమిళనాడులోని 9 జిల్లాల్లో శుక్రవారం నుంచి విద్యాలయాలకు సెలవు ప్రకటించారు. మరోవైపు, తుఫానుతో సముద్రం అల్లకల్లోలంగా తయారైంది. తీర ప్రాంతాల్లో 75-95 కి.మీ వేగంతో గాలులు వీయడంతో పలు ఇళ్లు దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల సముద్రపు అలలు 7 మీటర్ల ఎత్తుకు ఎగసిపడ్డాయి. తిరుచ్చెందూర్‌లో సముద్రపు నీరు 80 అడుగుల మేర వెనక్కి వెళ్లడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. చెన్నైలో విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు కూడా మూతబడ్డాయి. సహాయ చర్యల కోసం 30 వేల మంది పోలీసులు, 18 ఎన్‌డీఆర్‌ఎఫ బృందాలు రంగంలోకి దిగాయి. నగరంలోనూ, సముద్రతీ ప్రాంతాల్లోనూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చెన్నైలోని ప్యారీస్ ప్రాంతం విద్యుదాఘాతానికి ఓ వ్యక్తి మరణించారు. చెంగల్పట్టు,కాంచీపురం జిల్లాల్లోనూ ఒక్కొక్కరు చొప్పున విద్యుదాఘాతానికి గురై మరణించారు. ఆదివారం చెన్నైతో పాటు 7 జిల్లాలకు రెడ్ అలెర్ట్, 9 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించారు. ఈదురు గాలులతోపాటు రన్‌వేపై వరదనీరు చేరడంతో శనివారం మధ్యాహ్నం నుంచి ఆదివారం ఉదయం వరకు చెన్నై విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. చెన్నై రావాల్సిన 10 విమానాలను ఇతర విమానాశ్రయాలకు మళ్లించారు. చెన్నై నుంచి బయలుదేరాల్సిన 55 విమాన సర్వీసులను రద్దు చేశారు. దీంతో అత్యవసరంగా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెన్నైలో శనివారం మధ్యాహ్నం నుంచి సబర్బన్ రైలు సేవలు సైతం పాక్షికంగా నిలిచిపోయాయి.

4వ పేజీలో

## విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం పరితపిస్తున్న పాడేరు టి డబ్ల్యు డిప్యూటీ డైరెక్టర్ రజని



**పాడేరు ( నిజం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ పరిధిలో గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్నారు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (ఎఫ్ ఏ సి) ఎల్.రజని. నిరంతరం పాఠశాలలను సందర్శిస్తూ, విద్యార్థులకు చక్కని విద్యాబోధన జరిగేలా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తున్నారు ఆమె.అలాగే మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు ఆమె.గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యా బోధన జరుగుతుందంటే అదంతా డిప్యూటీ డైరెక్టర్ రజని కృషి ఫలితమే.ప్రతీ పాఠశాలలో వంద శాతం పలితాలు వచ్చేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి, వాటిని అమలు చేయిస్తూ విద్యార్థులను నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్నారు ఆమె.నేడు ఏ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చూసినా సకల సౌకర్యాలు తో ఆహ్లాదకరంగా ఉన్నాయంటే డిప్యూటీ డైరెక్టర్ రజని చలవే.ఉపాధ్యాయులతో, విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉంటూ వారందరినీ తమ కుటుంబ సభ్యులు గా భావిస్తూ వారికి అన్ని విషయాల్లో అండగా నిలుస్తున్నారు ఆమె.వారికి ఏ కష్టం వచ్చినా వెంటనే నేనున్నానంటూ ముందుకెళ్ళి ఆదుకుంటారు డిప్యూటీ డైరెక్టర్ రజని.అందుకే ఆమెను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో అభిమానిస్తారు.విద్యార్దులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయిస్తూ, ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నారు ఆమె.ప్రభుత్వం సూచించిన మెనూ కంటే ఇంకా మెరుగైన మెనూ అమలు చేయిస్తూ విద్యార్దులకు చక్కని ఆహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు రజని. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల క్రమశిక్షణ చూస్తే చాలు డిప్యూటీ డైరెక్టర్ రజని, ఉపాధ్యాయుల కృషి ఇట్టే అర్థమవుతుంది.విద్యార్దుల భవిష్యత్తు కొసం ఇంతలా కృషి చేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎల్.రజని ని ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, తల్లి దండ్రులు అభినందిస్తున్నారు.

## జిల్లా స్థాయి పర్యావరణ సైన్స్ కాంగ్రెస్ జయప్రదం చేయండి

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) నవంబర్ 30 :** డిసెంబర్ 3 వ తేదిన జిల్లా స్థాయి పర్యవరణ సైన్స్ కాంగ్రెస్ ను జయప్రదం చేయవలసిందిగా జిల్లా విద్యాశాఖధికారి పి.రమేష్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ సంచాలకులు పి.స్రవంతి ఆదేశాలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ మరియు పాఠశాల విద్యాశాఖ అధ్వర్యం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్బంగా తన కార్యాలయం లో శనివారం నాడు గోడపత్రిక ను ఆవిష్కరించారు. చెత్త నుంచి సంపద తయారు చేయుట అనే విషయం పై ప్రదర్శన( ఎగ్జిబిషన్), వ్యర్థపదార్థాల పునఃచక్రీయ ప్రక్రియ లేక జీవవైవిధ్యం మృత్తికారోగ్యం అనే విషయం పై పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించడం జరుగుతుంది. ఈ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం లో అసిస్టెంట్ డైరక్టర్ పి. నాగేశ్వరరావు, పరీక్షల విభాగం , అసిస్టెంట్ కమీషనర్ కె.రాజశేఖర్, జిల్లా ఉమ్మడి పరిక్షల విభాగం కార్యదర్శి ఎమ్. వెంకట్రావు, జిల్లా సైన్స్ అధికారి ఎమ్. శ్రీనివాస్ వినీల్ , ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు



# కార్మిక రత్న ఎస్ ఏఎస్ కామేశ్వరరావు 51 వ వర్ధంతి



**కాకినాడ, నవంబర్ 30 ( నిజం ప్రతినిధి ) :** ఈరోజు కాకినాడ డివిజన్ ఆఫీస్ ప్రాంగణంలో అమరజీవి కార్మిక రత్న ఎస్ఏఎస్ కామేశ్వరరావు గారి 51 వ వర్ధంతి కార్యక్రమం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జాన్ వెస్లీ నాగమహేశ్వర ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో కాకినాడ సర్కిల్ సూపర్డెంట్ ఇంజనీర్ జి. ప్రసాద్, డీజీఎం ప్రసాద్, ఎస్ఏఓ ఆది నారాయణమూర్తి,డి ఈ టి ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ కాకినాడ ఎన్ ఉదయభాస్కర్ ఏ ఏ ఓ కాకినాడ చిట్టి రాధా, మరియు శ్రీనివాస్, ఏడీలు టౌన్ వన్ వీరభద్ర , టౌన్ టు రాజగోపాల చౌదరి రూరల్ సబ్ డివిజన్ టీ విష్ణుమూర్తి,ఏఈలు యూనియన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు విశ్రాంతి ఉద్యోగులు, విద్యుత్ ఉద్యోగులు కార్మిక సోదర సోదరీలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు . ఎస్సీ కామేశ్వరరావు గారి చిత్రపటానికి పూలదండతో నివాళులర్పించారు మరియు ఎస్సీఓ ఆదినారాయణ, డి ఈ ఉదయ భాస్కర్, ఉషారాణి, ఏడీలు జ్యోతి ప్రజ్వనంతో పూలతో నివాళు లర్పించారు అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

# సముద్రతీరంలో ఉన్న బీచ్ ప్రాంతాన్ని పర్యాటకులకు ఆకర్షణీయంగా ఆహ్లాదకరంగా మలిచేందుకు కృషి : కలెక్టర్ షణ్మోహన్ సగిలి




**కాకినాడ, నవంబర్ 30 ( నిజం ప్రతినిధి ) :** కాకినాడ సముద్రతీరలో ఉన్న బీచ్ ప్రాంతాన్ని పర్యాటకులకు ఆకర్షణియంగా, ఆహ్లాదకరంగా మలిచేందుకు చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ మునిసిపల్ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా తో కలిసి రెవెన్యూ, పర్యటకం, జిల్లా పరిషత్తు, పంచాయతీ, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కౌడా), శిల్పారామం, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో కాకినాడ సముద్ర తీర ప్రాంతం అభివృద్ధి, కార్యకలాపాల ప్రారంభం, నూతన ప్రాజెక్ట్ అంశాలపై చర్చించారు. తిరిగి సముద్ర తరంలో సాగర సంబరాలు నిర్వహణకు చేపట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కౌడా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎయిర్ క్రాఫ్ట్ ప్రారంభం, బీచ్ ఫ్రెంట్, రెస్టారెంట్, లైటింగ్, ఎగ్జిబిషన్స్, బీచ్ క్లీనింగ్, గ్లాస్ బ్రిడ్జి వంటి విషయాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కాకినాడ సముద్రతీర ప్రాంతానికి రోజు వేలాదిమంది సందర్శకులు వస్తూ ఉంటారన్నారు. సందర్శకులకు మంచి ఆహ్లాదాన్ని అందించడంతోపాటు సముద్ర తీర ప్రాంతాన్ని ఆకర్షణంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కాకినాడ రూరల్ మండలం వాకలపూడి వద్ద ఉన్న బీచ్ పార్క్, కౌడా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎయిర్ క్రాఫ్ట్ ను రానున్న డిసెంబర్ 20 నాటికి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇందుకు పర్యాటకం, మున్సిపల్ కార్పొరేషన్ జిల్లా పరిషత్, పంచాయతీ, శిల్పారామం ఇతర శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రధానంగా రెండు నెలలపాటు ప్రతిరోజు బీచ్ క్లీనింగ్ పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్లాస్టిక్ రహిత, పర్యావరణ సహిత, క్లీన్ అండ్ గ్రీన్ గా బీచ్ పార్క్ ను తీర్చిదిద్దాలన్నారు. రిసార్ట్స్ ను కూడా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సందర్శకులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. శిల్పారామాన్ని ఇంకా సందర్శకులకు ఆకర్షణంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణ రావు, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, పంచాయతీ అధికారి వి.రవికుమార్, జిల్లా పర్యాటకశాఖ అధికారి పి. పోశయ్య, ఏపీటీడీసీ మేనేజర్ సీహెచ్.పవన్ కుమార్, డీఈ జీ. సత్యనారాయణ, ఏపీవో వి. త్రిమూర్తులు, శిల్పారామం ప్రతినిధి సీ.మోహన్ తేజ, కౌడా, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుపానుగా మారిన తీవ్ర వాయుగుండం.. ఏపీలో పలు జిల్లాలకు అతి భారీ వర్ష సూచన



**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) నవంబర్ 30 :** తుపాను నేపథ్యంలో విశాఖ రుషికొండ బీచ్‌లో ఒడ్డుకు చేర్చిన వివిధ రకాల పడవలు విశాఖపట్నం, చెన్నై: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం శుక్రవారం మధ్యాహ్నానికి తుపానుగా మారినట్లు భారత వాతావరణశాఖ పేర్కొంది.. దీనికి ఫెయింజల్‌గా నామకరణం చేశారు. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ శనివారం మధ్యాహ్నానికి కారైకాల్ (పుదుచ్చేరి), మహాబలిపురం (తమిళనాడు) మధ్యలో తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. ఆ సమయంలో తీరం వెంబడి గరిష్ఠంగా గంటకు 90 కి.మీ వేగంతో గాలులు వీస్తాయంది. ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదమున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ సూచించారు.. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాల్లో ఆకస్మికంగా వరదలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో మత్స్యకారులు సోమవారం వరకు వేటకు వెళ్లరాదని సూచించారు. కృష్ణపట్నం పోర్టుకు మూడో నంబరు, విశాఖపట్నం, మచిలీపట్నం, నిజాంపట్నం, కాకినాడ, గంగవరం పోర్టులకు రెండో నంబరు హెచ్చరికలు జారీ చేశారు..

# ఘట్కా జాతీయ స్థాయి పోటీలకు కారుణ్యశ్రీ ఎంపిక



**కాకినాడ, నవంబర్ 30 ( నిజం ప్రతినిధి ) :** ఇటీవల తిరుపతి, రేణిగుంట లో జరిగిన 68 వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఘట్క పోటీల్లో కాకినాడకు చెందిన 8 వ తరగతి విద్యార్థిని ఎం. కారుణ్య శ్రీ కాంస్య పథకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. తండ్రి లోకేష్ మార్షల్ ఆర్ట్స్ లో ప్రావీణ్యం ఉండటం, ఎంతోమంది పిల్లలకు కోచ్ గా నేర్పించడం దగ్గర నుంచి చూసింది. దాంతో తండ్రి ప్రోత్సహంతో కారుణ్యశ్రీ క్రీడలపై మక్కువ పెంచుకుంది. గత నాలుగేళ్ల నుంచి ఘాట్కాలో శిక్షణ పొందుతూ అనేక పథకాలు సాధించింది. వచ్చేనెల 17 నుంచి ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి ఘాట్కా పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, కోచ్, తోటి క్రీడాకారులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

# ఏపీలో అర్ధరాత్రి నుండి తగ్గిన మద్యం ధరలు



**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) నవంబర్ 30 :** రాష్ట్రంలో మద్యం ధరలను తగ్గించడానికి మూడు పాపులర్ కంపెనీలు ముందుకు వచ్చాయి. ప్రముఖ సంస్థల ప్రతిపాదనలకు ఎక్సైజ్ శాఖ వాటి ఆమోదం తెలిపింది. తగ్గించిన ధరలను అమల్లోకి తెస్తూ ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ప్రస్తుతం దుకాణాల్లో పాత ఎమ్మార్పీలతో ఉన్న బాటిళ్లను ఆ ధరలకే విక్రయిస్తారు. కొత్తగా వచ్చే స్టాకును తగ్గించిన ధరలతో అమ్ముతారు. ఏపీలో గత ఐదేళ్లలో ప్రముఖ బ్రాండ్ల విక్రయాలకు అవకాశం ఉండేది కాదు. తాజాగా అన్ని బ్రాండ్లను విక్రయించుకోడానికి అనుమతిస్తున్నారు.

### వీటి ధరలు తగ్గాయి.

ధరలు తగ్గిన బ్రాండ్లలో మాన్షన్ హౌస్ ఒకటి. 2019లో టీడీపీ ప్రభుత్వం గద్దె దిగే సమయానికి క్వార్టర్ రూ.110 ఉన్న మద్యాన్ని వైసీపీ హయంలో ఓ దశలో రూ.300కు విక్రయించారు. పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ధరలు తగ్గించి చివరకు రూ.220కు ఫిక్స్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అవే ధరలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం మాన్షన్ హౌస్ బ్రాందీ క్వార్టర్ ధర రూ.220 నుంచి రూ.190కి తగ్గింది. అదే బ్రాండ్ హాఫ్ బాటిల్ ధర రూ.440 నుంచి రూ.380కి, ఫుల్ బాటిల్ ధర రూ.870 నుంచి రూ.760కి తగ్గించారు.రాయల్ చాలెంజ్ సెలెక్ట్ గోల్డ్ విస్కీ క్వార్టర్ ధర రూ.230 నుంచి రూ.210కి తగ్గింది. ఇదే బ్రాండ్ ఫుల్ బాటిల్ ధర రూ.920 నుంచి రూ.840కి తగ్గించారు. యాంటిక్విటీ బ్లూ విస్కీ ఫుల్ బాటిల్ ధర రూ.1600 నుంచి రూ.1400కు తగ్గింది.

### అన్ని బ్రాండ్లపై కొత్త ధరలు

మద్యం ధరలపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. త్వరలో ఈ కమిటీ అన్ని బ్రాండ్ల కంపెనీలతో చర్చించి ధరల సవరణపై సిఫారసు చేయనుంది. అందుకు అనుగుణంగా కొత్త ధరలు అమల్లోకి వస్తాయి. కమిటీ నిర్ణయించక ముందే కొన్ని బ్రాండ్లు రేట్లు తగ్గించుకుంటున్నాయి. మరో రెండు ప్రముఖ బ్రాండ్ల మద్యం ధరలు రెండు మూడు రోజుల్లో ధరలు తగ్గించనున్నాయి. హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో మద్యం ధరల సవరణ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ కమిటీ అన్ని కంపెనీలతో ధరల సవరణపై చర్చలు జరపనుంది. బాటిల్ తయారీకి ఎంత ఖర్చు అవుతుంది? ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో పాటు ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న ధరలను పరిశీలించనుంది. ఏపీ, తెలంగాణలో విక్రయించే బ్రాండ్ల ధరల్లో భారీ వ్యత్యాసాలుంటే వాటిని ప్రశ్నించే అవకాశం ఉంది. ముందు జాగ్రత్తగా ధరలు తగ్గిస్తున్నాయని చెబుతున్నారు.

# దిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ,కాకినాడ డిపోలో అభినందన సభ



**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) నవంబర్ 30 :** కాకినాడ డిపోలో నవంబర్ 30 వ తారీఖున పదవీ విరమణ చేసే నలుగురు సిబ్బందికి అభినందన సభ ఈరోజు కాకినాడ డిపోలో జరిగినది.వీరిలో ఒకరు అసిస్టెంట్ మేనేజర్ ఫైనాన్స్ , ఇద్దరు డ్రైవర్స్ కాగా ఒకరు కండక్టర్ గా బాధ్యతలు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసినారు. శ్రీ వి ఎస్ అప్పడు, ,శ్రీ పి. రామచంద్రరావు,, శ్రీ అప్పారావు, శ్రీ పలకా రామకృష్ణ ను ఈ సందర్భంగా డిపో మేనేజర్ సత్కరించి నారు . ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీ టి బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ కే ప్రభాకర్ రావు, పి ఆర్ ఓ శ్రీ సిహెచ్ వెంకటరాజు, సూపర్డెంట్ శ్రీ డి త్రిమూర్తులు, యూనియన్ నాయకులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేవి ఆయుధ డిపో ఏర్పాటుపై పునరాలోచన : ఎంపీ పుట్టా మహేష్



**ఏలూరు నవంబర్ 30 ( నిజం పత్రిక ప్రతినిధి ) :** జిల్లాలో జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం మండలాల్లో ప్రతిపాదించిన నేవీ ఆయుధ డిపో ఏర్పాటుపై పునరాలోచన చేస్తున్నట్లు పొట్ట మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండు వేలకోట్ల అర్చన వేయంతో చేపట్టే ఆయుధ డిపో ప్రాజెక్టు ద్వారా వేలాదిమంది స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు లభించడం తోపాటు,ఈ ప్రాంతం అభివృద్ధి చందు తాదనే భావనతో ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు తాను కృషి చేసినట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజల మనోభావాలు, పలు సంఘాల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకుని ఈ ప్రాజెక్టు ఏర్పాటుపై పొన్నగ ఆలోచన చేస్తున్నట్లు ఎంపీ మహేష్ తెలిపారు. ఏది ఏమైనా స్థానికుల అభిప్రాయాలను గౌరవిస్తామన్నారు.

# మోసం కేసులో రెండేళ్ల జైలు

**కాకినాడ, నవంబర్ 30 ( నిజం ప్రతినిధి ) :** ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు, రూ.1000 జరిమానా విధిస్తూ కాకినాడ మూడో అదనపు జేఎస్జీఎం న్యాయమూర్తి డి. శ్రీదేవి తీర్పు ఇచ్చారు. కాకినాడ ఒకటో పట్టణ సీఐ ఎం.నాగ దుర్గారావు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ రెల్లి పేటకు చెందిన పొట్లూరి నాని సూర్య 2018 లో నాగరాజు పేటకు చెందిన ఎం. సాంబశివరావుకు జేఎన్టీయూకే లో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. ఆ నిమిత్తం లక్షలు అడగ్గా బాధితుడు వేలు ఇచ్చారు. ఉద్యోగం మాత్రం ఇప్పించలేదు. బాధితుడు ఫిర్యాదు మేరకు కాకినాడ వన్ టౌన్ పోలీసులు కేసులు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపి కె. సుధారాణి వాదనలు వినిపించారు.

# గృహ నిర్మాణదారులకు శుభవార్త

## - డిసెంబర్ 15 లోగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోండి : మంత్రి సుభాష్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ( రామచంద్రపురం) నవంబర్ 30 ( నిజం న్యూస్ ) :** రామచంద్రపురం నియోజవర్గంలో నూతనంగా గృహ నిర్మాణం చేసుకునే లబ్ధిదారులకు ఇది ఒక శుభవార్త. ప్రభుత్వము ఇల్లు లేని నిరుపేదల కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 స్కీము మళ్లీ ప్రారంభించింది. ఈ పథకానికి సంబంధించి లబ్ధిదారులు పూరి పాకలో గాని, పెంకుటిల్లు గాని లేదా అద్దె ఇంట్లో ఉంటూ సొంత స్థలం కలిగి ఉన్నవారు, ఇంటి పునాదులు, బేస్మెంట్లు మొదలుపెట్టి పూర్తి చేసిన వారు ఈ పథకానికి అర్హులు. పైన పేర్కొన్న అర్హతలు కలిగి ఉన్నవారు వారి రేషన్ కార్డ్ జిరాక్స్, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు జెరాక్స్, బ్యాంక్ అకౌంట్, ఆదాయ మరియు కుల ధ్రువీకరణ పత్రములు, పొజిషన్ సర్టిఫికెట్ తీసుకుని గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో గాని, లేదా సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో గానీ ఆన్లైన్ నందు లబ్ధిదారుల పేరు, వివరాలు డిసెంబర్ 15 తేదీలోగా నమోదు చేయించుకోవాలని తెలియజేయడమైనది. అర్హులైన లబ్ధిదారులు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 స్కీమ్ ని ఉపయోగించుకో వలసిందిగా రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ ఒక ప్రకటన లో తెలిపారు

# మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉచిత మెడికల్ క్యాంపు



**ఏలూరు నవంబర్ 30 ( నిజం పత్రిక ప్రతినిధి ) :** స్వచ్ఛంద సేవా సంస్థ వాల్ ఆఫ్ కైండ్ నెస్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శుభోదయం పార్కులో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. 120 మందికి మధుమేహ వ్యాధి రోగులకు సాధారణ,బిపి షుగర్ చెకప్ చేసి మందులు ఉచితంగా అందించారు. ఈ వైద్య శిబిరంలో శిబిరంలో కామినేని హాస్పిటల్ వైద్యులు కొడాలి రాంప్రసీన్, వైద్య సిబ్బందిపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కటారి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారని వాల్ ఆఫ్ కైండ్ నెస్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన ఫౌండర్ అండ్ ఆర్గనైజర్ పొనుగుపాటి వెంకటరమణ తెలిపారు.

# పట్టపగలే వెలుగులు



**కాకినాడ, నవంబర్ 30 ( నిజం ప్రతినిధి ) :** నగరంలోని పలు ప్రధాన రహదారులపై ఉన్న విద్యుత్ దీపాలు పట్టపగలే వెలుగుతూ దర్శనమిస్తున్నాయి. కాకినాడ, శశికాంత్ నగర్ ప్రధాన రహదారిపై కిలోమీటర్ పొడవునా రోడ్డుకి ఇరువైపులా వీధి దీపాలు వెలుగుతూ శనివారం దర్శనం ఇచ్చాయి. వీటితోపాటు నగరంలోని వెంకట్ నగర్ సాంబమూర్తి నగర్ రామకృష్ణారావుపేట భానుగుడి శ్రీరామ్నగర్ తదితర ప్రాంతాల్లో విద్య పాలు పట్టణ వెలుగుతూ కనిపిస్తున్నాయి. ప్రాంతాల్లో వీధి దీపాలు పగటిపూట వెలుగుతూ కనిపించడంతో నగరవాసులు వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో రాత్రిపూట సైతం వీధి దీపాలు పగలు వెలగడంతో ప్రభుత్వ ధనం వృధా అవుతుందని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ వృద్ధాన అరికట్టాలని కోరుతున్నాను.

# వీధి కుక్కల స్వైర విహారానికి చెక్ పెట్టనున్న ఏలూరు నగరపాలక సంస్థ

**ఏలూరు నవంబర్ 30 ( నిజం పత్రిక ప్రతినిధి ) :** ఏలూరు నగరపాలక సంస్థ 50 డివిజన్ లలో సుమారు 1900 వీధి కుక్కలు ఉన్నట్లు గుర్తించిన నగరపాలక సంస్థ హెల్త్ విభాగం అధికారులు అత్యవసరంగా వాటి భారీ నుండి ప్రజలను పరిరక్షించే కార్యక్రమానికి నగరపాలక సంస్థ కమిషనర్ భాను ప్రతాప్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శునకాలకు సంతాన నిరోధక చికిత్సలు, రాబిస్ వ్యాధి సోకకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. హర్యానాకు చెందిన యానిమల్ వెల్ఫేర్ సొసైటీ వారిచే



వీధి కుక్కలకు సంతాననిరోధక శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామన్నారు. దీనిలో భాగంగా శనివారం పశువుల ఆసుపత్రి ప్రాంగణంలో వీధి కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేయుటకు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జంతు పునరుత్పత్తి కమిటీ సభ్యులు, పశుసంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్, హర్యానా యానిమల్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్, హెల్త్ విభాగం, పశు సమర్ధక శాఖ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక సబ్ జైలు సందర్శన



**కాకినాడ, నవంబర్ 30 ( నిజం ప్రతినిధి ) :** ఆర్థిక స్తోమత లేని వారికి మండల లీగల్ సర్వీస్ అథారిటీకి దరఖాస్తు చేసుకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని కాకినాడ రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ ఎం.ప్రసన్నలక్ష్మి అన్నారు. శనివారం న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా కాకినాడ ప్రత్యేక సబ్ జైలును జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ జోసెఫ్ తో కలిసి న్యాయమూర్తి సందర్శించారు. వారికి అందుతున్న సౌకర్యాలపై జైలు అధికారులు, ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంట వస్తువులు ఉండే స్టోర్ రూమ్, వంటగదిని, మహిళా రిమాండ్ ఖైదీలు ఉండే ప్రత్యేక సెల్ తదితర పరిసర ప్రాంతాలను ఆమె తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఖైదీలంతా జైలు నుంచి పరివర్తనతో బయటకు వెళ్లి సమాజంలో మంచి పౌరులుగా మారాలన్నారు. వారి హక్కులు, లీగల్ ఎయిడ్ క్లినిక్ ల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ ఎస్ సి ఇన్చార్జి డి. సంధ్య, జైలు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుప్పగల్ గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్

**- ముఖ్యఅథితిగా పాల్గొన్న గుడిసె అది కృష్ణమ్మ**
**- ఘనంగా స్వాగతం పలికిన కుప్పగల్ యువజన సంఘము నాయకులు**



**ఆదోని నవంబర్ 30 ( నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ ) :** మండలంలోని కుప్పగల్ గ్రామంలో కార్తీకమాస మహోత్సవం సందర్భంగా టీడీపీ నాయకురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఆదేశానుసారం రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కబడ్డీలో గెలుపొందిన జట్లకు టీడీపీ మాజీ ఇంచార్జ్ గుడిసె అది కృష్ణమ్మ చేతులమీదుగా నగదు బహుమతులు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని , మేకడోన హనుమంతు , ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది మరియు మేకడోన ఆంజనేయులు , మేకడోన లక్ష్మణ్ , మేకడోన వెంకటేష్ ,మేకడోన శ్రీనివాసులు ,కనిగేని ఏర్రిస్వామి , సిబి గోవర్ధన్ , కెలక్ష్మణ్ , కనిగేని బసవరాజు , కనిగేని ఈరన్న , మేకడోన కుమార్, మేకడోన తిమ్మప్ప , మేకడోన తిక్కస్వామి ,ఇంగలపాటి రవి , కప్పటి తిరుమల , మేకడోన సురేష్ , తదితరులు పాల్గొనడం జరిగింది. యం ఆంజనేయులు కుప్పగల్ (గొనేగండ్ల) మొదటి బహుమతి=12000 , కుప్పగల్ జై శ్రీ రామ్ రెండవ బహుమతి=10000 , పాలకుర్తి మూడవ బహుమతి=6000 , కుప్పగల్ సీనియర్ టీమ్ నాల్గవ బహుమతి=4000 బల్లేకల్ ఐదవ బహుమతి=2000 యం ఆంజనేయులు కుప్పగల్ సర్పంచ్ నాగిరెడ్డి , ఉప సర్పంచ్ తాయప్ప , తిమ్మప్ప , నరసయ్య , తదితరులు పాల్గొనడం జరిగింది

# 15 మందికి జైలు,జరిమానా

**కాకినాడ, నవంబర్ 30 ( నిజం ప్రతినిధి ) :** మద్యం తాగి వాహనాలు నడిపిన 15 మందికి పైగా కేసులు నమోదు చేసి సోమవారం కోర్టులో హాజరుపరచగా నలుగురికి జైలు, 11 మందికి రూ. 10 వేల చొప్పున జరిమానా విధిస్తూ కాకినాడ ఒకటో అదనపు సెకండ్ క్లాస్ జే ఎఫ్ సి ఎం కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలని ఉద్దేశంతో వన్ టౌన్ పోలీసులు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించాలని సిఐ నాగ దుర్గ రావు తెలిపారు.

# బి.ఓ.సి సంక్షేమ బోర్డు ను తక్షణమే పునరుద్ధరించి, సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలి

## - ఏపీఆర్సిఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) నవంబర్ 30 :** భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన "అమరవీరుల సంస్మరణ సభ" అచ్చుతాపురం రైల్వే గేటు, పైళ్ళమ్మ తల్లి గుడి వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం( ఏపీ ఆర్ సిఎస్) , అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఏ ఐ ఎఫ్ టి యు) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు.ముందుగా అచ్యుతాపురం వినాయకుడి గుడి సెంటర్ నుండి అచ్చుతాపురం రైల్వే గేట్ ,పైళ్ళమ్మ తల్లి గుడి వద్ద ఏఐఎఫ్ టు యు జండా పోల్ వరకు ఎర్రజెండాలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏ ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు అధ్యక్షతన సభ జరిగింది. సభలో ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు నివాళులర్పించారు. ఈ సభకు ప్రధాన వక్తగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ అమరుల త్యాగాలను కొనియాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలుపై మండిపడ్డారు. దేశంలో నిరుద్యోగం, అధిక ధరలు, వివక్షత, మతోన్మాదం వంటి రుగ్మతలు తీవ్రంగా పెరిగాయన్నారు. అడవిలోని ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రజల కోసం పోరాడుతున్న వారిని, అమాయక ఆదివాసులను నక్సలైట్ల పేరుతో కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండించారు. భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో నిధులను పక్కదోవ పట్టించడాన్ని తీవ్రంగా ఖండించారు.



తక్షణమే బి. ఓ .సి సంక్షేమ బోర్డును పునరుద్ధరించి , సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని, కాకినాడ జిల్లాలో అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సభలో, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వల్లూరి రాజబాబు, బి రమేష్ , పి డి ఎస్ యు (వి), రాష్ట్ర నాయకులు కడితి సతీష్, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు కర్నాకుల రామలింగేశ్వర రావు, మడికి సత్యం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి నారాయణ మూర్తి, రాయుడు గోవిందు, ఏఐఎఫ్టీయూ జిల్లా నాయకులు తిరుమల శెట్టి వెంకటరమణ, పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య కన్వీనర్ బొచ్చ యేసు, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు ఏళ్లే సత్తిబాబు, డి.సురేష్, అనుష్క, దుర్గ భవాని,జాను, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ప్రభాకర్, కనిగిరి శీను, బాలాజీ, బంగారు ప్రసాదు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# బాబు ష్యూరిటీ బాదుడు గ్యారంటీ అనే రీతిలో కూటమి ప్రభుత్వం : కురసాల



**కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) నవంబర్ 30 :** అసలు కూటమి నాయకుల మధ్య సఖ్యత ఉందా అనే అనుమానం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనలో సామాన్య ప్రజలకు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు కూటమి ప్రభుత్వం పై తన దైన శైలిలో ప్రశ్నల వర్షం కురిపించారు.శనివారం తన పార్టీ కార్యాలయం లో కన్నబాబు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు కావాలని జనసేన బీజేపీ కలిసి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కాకముందే ప్రజలపై అనేక రకాలుగా బాదుడు కార్యక్రమం చేపట్టారని దానిలో భాగమే విద్యుత్ చార్జీలు పెంపు అని బాబు ష్యూరిటీ బాదుడు గ్యారంటీ ప్రారంభం అయిందని కన్నబాబు విమర్శించారు సాక్షాత్తు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రినే రాష్ట్రానికి సంబంధించిన పోర్టు లో రానీవటం లేదని అన్నారంటె కూటమి ప్రభుత్వంలో ఏమీ జరుగుతుందని అనుమానం ప్రజల్లో మొదలైందని అన్నారు సా క్షాత్తు ఉప ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి కాకినాడ పోర్టులో ఎవరైనా తీవ్ర వాదులు వస్తే ఎవరూ సమాధానం చెపుతారని అనడం ఆయన ప్రభుత్వాన్ని ఆయనే ప్రశ్నించుకున్నారని అన్నారు. ఏది ఏమైనా రాష్ట్రంలో ఎక్కడ ఏమి జరుగినా తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి పై నిందలు వేయడం సరికాదని హితవు పలికారు.

# భక్త జన సందోహంతో కిటకిటలాడుతున్న కొవ్వూరు వారిహి అమ్మవారి పీఠం

**కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) నవంబర్ 30 :** కాకినాడ రూరల్ మండలం పరిధి కొవ్వూరు గ్రామంలో ఇటీవల కాలంగా వెలిసిన వారాహి అమ్మ వారిని దర్శించుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో తరలి రావడంతో కొవ్వూరు గ్రామం ప్రసిద్ధ పీఠం గా మారింది.ఈ గ్రామానికి చెందిన లక్మి ప్రసన్న వారాహి అమ్మవారికి ఆలయనిర్మాణం చేపట్టి నిత్య హెూమాలు, పూజలు నిర్వహించడం జరుగుతుంది. కార్తీక మాసం పంచమి పర్వదినం సందర్భంగా సుమారు 10 వేల మంది భక్తులు వారాహి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.






అయితే వచ్చిన ప్రతీ భక్తుడికి అన్న వితరణ చేయడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ప్రతీ రోజు కూడా అమ్మవారి దర్శనం అనంతరం అమ్మ వారి ప్రసాదం స్వీకరించకుండా భక్తులు తిరిగి వెళ్ళరు. గంటల కొద్ది సమయం పట్టినా భక్తితో భక్తులు ఎదురు చూస్తూ ఉంటారు. ఈ సందర్భంగా వారాహి పీఠం ఉపాసకురాలు లక్మి ప్రసన్న మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వారణాసి లో మాత్రమే కొలివై ఉన్న వారాహి అమ్మవారు లోక కళ్యాణం కోసం కొవ్వూరు లో వెలిశారని తెలిపారు. భక్తులు, దాతల సహకారం తో అన్నదానం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# గోపాలపురం లో 96 శాతం పెన్షన్లు పంపిణీ

**గోపాలపురం ( నిజం న్యూస్ ) :** గోపాలపురం మండలంలో శనివారం జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో96% పూర్తయినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. డిసెంబరు ఒకటో తేదీ ఆదివారం కావడంతోనవంబర్ 30వ తేదీనే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.దీంతో అధికారులు సిబ్బంది. తెల్లవారుజాముజాము 5 గంటల నుంచే పెన్షన్లు పంపిణీ ప్రక్రియ ప్రారంభించారు మం డలంలో 9 063 పెన్షన్ దారులకు మూడు కోట్ల . 8 4 లక్షల.17వేల రూపాయలుపంపిణీ చేయాల్సి ఉండగా 86 29 మందికి మూడు కోట్ల 65 లక్షల 88 వేల రూ పాయలు పెన్షన్లకుపంపిణీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు

# చోరీ కేసులో నిందితుడికి జైలు

**కాకినాడ, నవంబర్ 30 ( నిజం ప్రతినిధి ) :** రెండు చోరీ కేసుల్లో నిందితుడికి ఏడాది జైలు విధిస్తూ కాకినాడ మూడో అదనపు జేఎఫ్ జీఎం న్యాయమూర్తి డి. శ్రీదేవి తీర్పు ఇచ్చారు. కాకినాడ ఒకటో పట్టణ సీఐ నాగ దుర్గారావు తెలిపిన వివరాల ప్రకారం కోనసీమ జిల్లాకు చెందిన ఈతకోట శ్రీనుబాబు 2024 సెప్టెంబర్ లో జి జి హెచ్ లోని క్యాజువాలిటీ వద్ద పో ద్విచక్ర వాహనాన్ని చోరీ చేశాడు. అదే ఏడాది ఆగస్టులో స్థానిక జె. రామారావు పేట చిన్న మార్కెట్ వద్ద ఓ వృద్ధురాలి ఇంట్లో బంగారం చోరీ చేశాడు. వీటి పై అప్పట్లో కేసులు నమోదు చేసి చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ కె. సుధారాణి వాదనలు వినిపించారు.

# చెన్నై జలదిగ్బంధం

**ఒకటి తరువాయి**

కాగా, చెన్నైవ్యాప్తంగా వరదనీరు చేరడంతో ఉపాధిలేని కూలీలు, హొటళ్లు లేక సాధారణ ప్రజలు తీవ్ర అవస్థలు పడే అవకాశముందన్న కారణంగా శనివారం చెన్నైలోని అమ్మా క్యాంటీన్లలో ఉచితంగా ఆహారం అందించాలని ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదేశాలు జారీ చేశారు.

**తీరం దాటిన ఫెంగల్ తుఫాను**

పుదుచ్చేరి సమీపంలో శనివారం రాత్రి ఫెంగల్ తుఫాను తీరం దాటింది. పెంగల్ ప్రభావంతో తిరుపతిలో భారీ వర్షం కురిసింది. శ్రీవారి ఆలయ పరిసరాలుజలమయమయ్యాయి. ప్రతికూల వాతావరణ నేపథ్యంలో విశాఖ, తిరుపతితో పాటు పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇక, కృష్ణపట్నం వద్ద సముద్రం 20 అడుగులు ముందుకు వచ్చింది. కెరటాలు భూమి లోపలి నుంచి కోసుకుంటూ రావడంతో తీరంలో మత్స్యకారుల ఇళ్లు సంద్రంలో కలిసిపోయాయి. కాగా, ఫెంగల్ తుఫాను కారణంగా హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలోనూ పలు విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శంషాబాద్ నుంచి తిరుపతి వెళ్లాల్సిన 7 విమానాలు, చెన్నై వెళ్లాల్సిన మరో మూడు విమానాలను శనివారం వాతావారణం అనుకూలించక రద్దు చేశారు. ముంబై నుంచి చెన్నై వెళ్లాల్సిన ఇండిగో విమానాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అత్యవసర ల్యాండింగ్ చేశారు. అలాగే ఢిల్లీ నుంచి చెన్నై వెళ్లాల్సిన ఎయిరిండియా విమానాన్ని కూడా శంషాబాద్‌లో ల్యాండింగ్ చేయించారు.




## కార్యకలాపాలు నిర్వహించని బోట్స్ మ్యాన్ సొసైటీల అనుమతులు రద్దు చేయాలి : జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ( నిజం న్యూస్ ) :** డిసిల్టేషన్ పాయింట్స్ ఆధ్వర్యంలో కనీస స్థాయిలో త్రవ్వకాలు జరిపే విధానం ఉండాలనీ, ఇందులో ఎటువంటి విచలనం లేకుండా పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్, డి ఎల్ ఎస్ ఎ ఛైర్మన్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. కలెక్టరు క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లా పరిధిలో 140 బోట్స్ మ్యాన్ సొసైటి లకి డిసిల్టేషన్ పాయింట్స్ వద్ద ఇసుక త్రవ్వకాలు జరిపేందుకు అనుమతులు మంజూ రు చేశామని తెలిపారు. సంభందిత బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులు జీవన భృతి కొరకు చేసుకున్న విజ్ఞప్తిని అనుసరించి ఇసుక త్రవ్వకాలు జరపాల్సిందిగా అనుమతులు జారీ చేశామని తెలిపారు. అందుకు అనుగుణంగా ఆయా బోట్స్ మ్యాన్ సొసైటిలు కనీస స్థాయిలో త్రవ్వకాలు చేపట్టాలని, ఆ ప్రక్రియపై పర్యవేక్షణా తప్పనిసరి అని ఆదేశించారు. 48 గంటల్లో ఏ ఏ బైట్స్ మ్యాన్ సొసైటి ల రోజుకి ఎంత చొప్పున ఇసుక త్రవ్వకాలు జరిపారో ఇరిగేషన్, మైన్స్ అధికారులు సమగ్ర నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. ఎటువంటి త్రవ్వకాలు నిర్వహిం చకుండా నిరార్ధకంగా బోగస్ గా ఏర్పడిన బోట్లు మ్యాన్ సొసైటి ల అనుమతులు నివేదిక ఆధారంగా రద్దు చేయాలన్నారు. ఆమేరకు వొచ్చే కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ప్రశాంతి తెలియ చేశారు. ట్రాక్టర్ల ద్వారా ఉచిత ఇసుక సరఫరా విధానం పై గణాంకాలు తెలియ చెయ్యాలని, అధికారుల సమక్షంలో నమోదు చేసుకున్న ట్రాక్టర్ల ద్వారా సరఫరా విధానం ఉండాలన్నారు. ఉచిత ఇసుక పాలసీ విధానంలో ఎంతమందికి ప్రయోజనం చేకూర్చగలిగాం తెలుసు కోవడం సాధ్యం అవుతుందని తెలిపారు. ఆర్డీవోలు ఈమేరకు చర్యలు తీసుకోవడం, వొచ్చే సమావేశంలో నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. ఓపెన్ రిచ్ లలో త్రవ్వకాలు, లోడింగ్ సమాంతరంగా చేపట్టాలని, డంప్పింగ్ చేయరాదని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశిం చారు. రాఘవ ఏజెన్సీస్ కి ఇచ్చిన అనుమతులు డిసెంబర్ 20 తో ముగుస్తుందని అధికారులు కలెక్టరు కి వివరి ంచారు. ఈ నేపథ్యంలో కొత్తగా సెమీ మెకన్నైజ్డ్ విధానం లో ఇసుక త్రవ్వకాల కోసం ఏజెన్సీ గుర్తించే ప్రక్రియ ను ప్రారంభించాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రామా ణిక ఆపరేటింగ్ విధానం తో పాటు, "ఈ ఎమ్ డి" మొత్తాన్ని పెంచాలని ఆదేశించారు. టెక్నికల్ కమిటీ లో జిఎస్టీ అధికారిని కూడా సభ్యునిగా నియమి ంచాలని కలక్టర్ తెలియ చేశారు. ఇసుక అక్రమ త్రవ్వకాలు జరిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సుముటో గా కేసులు నమోదు చేయా లన్నారు. అక్రమ రవాణా జరిపే పాయింట్స్ వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో కొత్తగా నాలుగు ఓపెన్ రిచ్ లని గుర్తించామని, వేమగిరి (కడియం), తిపర్రు (పెరవలి) , పెండ్యాల (నిడద వోలు), పందలపర్రు (నిడదవోలు) జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. వీటికి జియో గ్రాఫికల్ విధానం రీచ్ కి పేరు ప్రతిపాదించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమన్వయ శాఖల కమిటీ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సిఫార్సు చేయాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, అదనపు ఎస్పి ఎన్ బి ఎమ్ మురళీ కృష్ణ, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్ , రాణి సుస్మిత , జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, ఈ ఈ (ఇరిగేషన్ రివర్ కన్సర్వేటరీ) ఆర్ కాశీ విశ్వేశ్వర రావు, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, జిల్లా భూగర్భ జల అధికారి వై శ్రీనివాస్, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారి బివి గిరిలు పాల్గొన్నారు.

## ఈ అవార్డు ఎంతో బాధ్యతనిచ్చింది : డాక్టర్ వీర్రాజు



**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) నవంబర్ 30 :** రాష్ట్రస్థాయిలో 2023-24 సంవత్సరానికి టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్ సంస్థ మొత్తం వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్, వైద్యుల వారి ప్రతిభ గుర్తించి అందించే టైమ్స్ హెల్త్ ఎక్సెలెంట్ అవార్డ్ అందుకోవడం తనకు ఎంతగానో బాధ్యతలను పెంచిందని డాక్టర్ బిహెచ్ పిఎస్ వీర్రాజు పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్ పార్క్ హయాత్ హొటల్లో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా వీర్రాజు అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం నాగమల్లి తోట సెంటర్లో ఉన్న టీం హాస్పిటల్లో ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ అవార్డ్ అందుకోవడం కన్నా తమ ఆసుపత్రుల్లో వైద్యం అందుకుని ఆరోగ్యవంతులుగా వారి వారి ఇళ్లకు వెళ్ళడం తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. ఈ అవార్డ్ సూర్య గ్లోబల్ ఆసుపత్రి, టీం ఆసుపత్రిలలో తాను పడిన కష్టానికి ఈ అవార్డు దక్కిందన్నారు. ఈ అవార్డు అందుకున్న బాధ్యతతో నిరంతరం ప్రజలకు దగ్గరగా ఉండి సేవలందించస్తానని డాక్టర్ వీర్రాజు తెలిపారు.





## సాఫ్ట్ బాల్ విజేత విజయనగరం.. ద్వితీయ స్థానం తూర్పు గోదావరి..తృతీయ స్థానం కడప





**కాకినాడ, నవంబర్ 30 ( నిజం ప్రతినిధి ) :** గత మూడు రోజులుగా DSA కాకినాడ లో జరిగుతున్న U 17 బాలికల సాఫ్ట్ బాల్ స్టేట్ మీట్ ఘనంగా ముగిసిందని SGF సెక్రటరీ లంకా జార్జ్ శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి ఎస్ డి ఓ శ్రీనివాస్ కుమార్ , జేఎన్టీయూకే స్పోర్ట్స్ సెక్రటరీ శ్యాం కుమార్, హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ పాల్గొని విజేతలకు మెడల్స్, కప్పులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ అబ్జర్వర్ ఈశ్వర రావు, జిల్లా PET s సంఘ అధ్యక్షులు రవిరాజ్, సెక్రటరీ నూకరాజు,ట్రెజరర్ GJRS కౌర్, తు గో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి AN రాంప్రసాద్ , SGF సహాయ కార్యదర్శి సునీల్ కుమార్,సీనియర్ పీడీ లు గుత్తులశ్రీను,చార్లెస్,మూర్తి,సురేష్ రాజు,నాగేంద్ర,నాగమణి,లక్ష్మి,బేగం,మాలిని పాల్గొన్నారు

## మానవ హక్కులనేత గౌరీ నాయుడుకు డాక్టర్ అబ్దుల్ కలాం సేవారత్న అవార్డు

**పెద్దాపురం ( నిజం న్యూస్ ) :** మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజయనగరం జిల్లాకు చెందిన గౌరీ నాయుడు కు ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ సేవా సంస్థ ఇటీవల డాక్టర్ అబ్దుల్ కలాం సేవారత్న అవార్డుకు ప్రకటించింది. విజయనగరం జిల్లా, జామి మండలం, తాండ్రంగి గ్రామానికి చెందిన మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొత్తలి గౌరి నాయుడు మన హక్కుల పరిరక్షణకు చేస్తున్న సేవలకు గాను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్టు ఆవాదు గ్రహీత తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయనకు కాకినాడ జిల్లా పెద్దాపురం సబ్ డివిజన్ డి.ఎస్.పి కె శ్రీహరి రాజు చేతులమీదుగా శనివారం అవార్డును గౌరి నాయుడుకు అందజేశారు. చిన్న వయసు నుండే ప్రజాసేవకు అంకితమై, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు గౌరి నాయుడు చేస్తున్న సేవలు హర్షనీయమని డి.ఎస్.పి శ్రీహరి రాజు అన్నారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ అవార్డు అందుకోవడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌరి నాయుడు మాట్లాడుతూ ప్రజాసేవ చేయడంలో ఎంతో ఆత్మసంతృప్తి కలుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మానవ హక్కుల పై అవగాహన కలిగి సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలని సూచించారు. ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ సంస్థ నేను చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి, నాకు ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేసి, ఇవ్వడం సంతోషదాయకమని అన్నారు. తనకు లభించిన ఈ గౌరవం పేద ప్రజలకు సేవ చేసేందుకు బాధ్యతగా మానవ హక్కుల సంఘం ద్వారా మరింత కృషి చేస్తానని హ్యూమన్ రైట్స్ గౌరి నాయుడు అన్నారు.

## కౌన్సిల్ సమావేశంలో వాడి వేడి చర్చ

**పెద్దాపురం ( నిజం న్యూస్ ) :** పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వి పద్మావతి ఏక అంశ అజెండాను కౌన్సిల్లో ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు చర్చకు తెర లేపారు. 2024 ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నెలకు సంబంధించి సాధారణ నిధులు 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి చేయబడిన ఖర్చులను కౌన్సిల్ ముందు ఉంచారు. సాధారణ నిధులు 001 పద్దు లో రూ: 14,68,390/- ఉండగా వాటి నుండి అక్టోబర్ నెలలో 9,08,557/- రూపాయలు ఖర్చు జరిగినట్టు చూపించారు. సాధారణ నిధులు (002)లో రూ 3,53,15,787/- లకు గాను 72,63,896/- ఖర్చు జరిగినట్లు తెలిపారు మొత్తంగా అక్టోబర్ నెలలో మున్సిపల్ శాఖ ద్వారా వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం రూ :81, 72,453.00/- ఖర్చును కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అయితే పట్టణంలో నెలకొన్న సమస్యల పట్ల అధికారులు వ్యవహార తీరు పట్ల పలువురు కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ముఖ్యంగా బస్టాండ్ ఆవరణలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ వల్ల ఎదురయ్యే సమస్యలను సీనియర్ కౌన్సిలర్ విద్యుత్ రాజశేఖర్ ఏకరువు పెట్టగా, టౌన్ ప్లానింగ్ అధికారి ఫణి కుమార్ ఇచ్చిన సమాధానంతో కాన్సన్ సభ్యులు విభేదించారు పట్నం నడిబొడ్డ ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో షాపులు కట్టే ముందు మున్సిపల్ అధికారుల నుండి తగిన అనుమతులు పొందకుండా నిర్మాణాలు జరుగుతుంటే ఏం చేస్తున్నారంటూ తీవ్రంగా ఆగ్రహించారు షాపింగ్ కాంప్లెక్స్ లో షాపులు ప్రారంభించాక రద్దీ పెరిగి అటుగా బస్సులు రాకపోకలు సాగిస్తున్న తరుణంలో ఎవరికైనా ప్రమాదం సంభవిస్తే దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని కౌన్సిల్ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ దుర్గారావు మాట్లాడుతూ పాండవులు మెట్టపై నిర్మించిన చిల్డ్రన్స్ పార్కులో అనేక అక్రమాలు జరుగుతున్నాయని సరియైన నిర్వహణ లేక సందర్శకులు ఇబ్బందులకు గురవుతున్నారని కౌన్సిలర్ ముందుకు తీసుకువచ్చారు ముఖ్యంగా పార్కులో ఇటీవల అధికార పక్షం ప్రోద్బలం తో క్యాంటీన్ ఏర్పాటు జరిగిందని దీనిపై కౌన్సిల్ కు ఏమాత్రం సమాచారం లేకపోగా కౌన్సిల్ అనుమతులు లేకుండానే ప్రైవేట్ వ్యక్తులకు ఏ విధంగా పార్కులు ధారధరస్తులు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండో వార్డ్ కౌన్సిలర్ ఆకుల కృష్ణ బాపూజి మాట్లాడుతూ పట్నంలో తిడ్కో ఇల్లు నిర్మించి ఏడేళ్లు గడుస్తున్న ఇంతవరకు అక్కడ మౌలిక వసతులు కల్పించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

EDITOR : KRANTHI KUMAR , Published from Chaithanya publication, Vijayawada, Hyderabad , E-MAIL : Varshaspurthi@gmail.com , CELL NO : 9848581888